ప్రణాళికా బద్ధంగా డివిజన్ అభివృద్ధి

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: పటాన్‌చెరు డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కాలనీలలో అంతర్గత మురుగునీటి కాలువల సమస్య ఉందని, త్వరలో కాలువల నిర్మాణాలకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. మార్కెట్ రోడ్డులో నిర్మిస్తున్న మీట్ మార్కెట్ పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు. డివిజన్ పరిధిలోని శ్మశాన వాటికలను పరిశీలించి, వాటి అభివృద్ధికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన డివిజన్ కార్యాలయం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛ పటాన్‌చెరు కోసం ప్రతిఒక్కరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్ పాల్గొన్నారు.

పోచమ్మతల్లి అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు

పటాన్‌చెరు టౌన్: డివిజన్ పరిధిలోని బండ్లగూడ ఎస్సీ కాలనీలో ఉన్న పోచమ్మ దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు.

ప్రమాదాలకు నిలయాలుగా..!

ఇందిరానగర్ శ్మశాన వాటిక రోడ్డులో విద్యుత్ తీగలకు అల్లుకున్న చెట్ల తీగలు

ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు, పాదచారులు

హఫీజ్‌పేట్: చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ శ్మశాన వాటిక సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు, పిచ్చిమొక్కలు వాటి కొమ్మలు తోరణాలుగా మారి విద్యుత్ తీగలకు అల్లుకుపోయి వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయభ్రాంతులకు లోనవుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు చెట్ల కొమ్మలు తీగలకు అడ్డువస్తున్నాయని విద్యుత్ అంతరాయం కలిగించి చెట్ల కొమ్మలు తొలగిస్తున్నారు. కానీ ఆ సమస్య తాత్కాలికంగా చేస్తున్నారే తప్పా శాశ్వత పరిష్కారం చేయడం లేదని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఈ చెట్ల కొమ్మల, తీగల విషయాన్ని సంబంధిత విద్యుత్ అధికారికి విన్నవించినా పట్టించుకోవడం కాలనీవాసులు వాపోతున్నారు. తారానగర్ పోచమ్మ ఆలయం నుంచి చందానగర్ పీజేఆర్ స్టేడియం వైపు వెళ్లే దారిలో విద్యుత్ తీగలు చాలా ప్రమాదకరంగా చెట్ల మధ్యల నుంచి వెళ్తున్నాయి. నిత్యం ఎదో ఒక రూపంగా ఆ రోడ్డులో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు చెట్ల మధ్యల నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలకు అల్లుకున్న చెట్ల కొమ్మలు, తీగలను తొలగించాలని కోరుతున్నారు.


ఇందిరానగర్ శ్మశానవాటిక వద్ద..



- ఇందిరానగర్ శ్మశానవాటిక సమీపంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలకు పచ్చని తీగలు విద్యుత్ తీగలకు అల్లుకున్నాయి.
- గచ్చిబౌలి నుంచి చందానగర్ వైపు వెళ్లే వాహనదారులు విద్యుత్ తీగలకు అల్లుకున్న తీరును చూసి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుంతో అని భయ భ్రాంతులకు గురవుతున్నారు.
- ఒక వైపు రోడ్డు చిన్నదిగా ఉండడం మరో వైపు చెట్లు ఉండడంతో ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది.
- చెట్ల కొమ్మల మధ్యలో నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలకు చెట్ల తీగలు వచ్చి చుట్టుకొని విద్యుత్ సమస్యకు తలెత్తుంది.
- విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లు ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడంతో వర్షాకాలం గృహాలలో విద్యుత్ సమస్య తీవ్రంగా అంతరాయం ఏర్పడుతుంది.
- కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్, చుట్టూ పిచ్చిమొక్కలు ఏపుగా వల్ల కాలనీవాసులకు ప్రమాదాల బారిన పడుతున్నారు.
- అంతర్గత రోడ్డు మధ్యలో ఒకవైపు విద్యుత్, చెట్ల తీగలు అల్లుకోవతంతో విద్యుత్ తీగలు, స్తంభం కనబడకుండా పోతున్నాయి.
- వర్షాకాలంలో విద్యుత్ తీగల వల్ల ద్విచక్ర, ఆటోలకు తీవ్ర ప్రమాదాల బారిన పడుతున్నారు.


తారానగర్ పోచమ్మ ఆలయం నుంచి పీజేఆర్ స్టేడియంకు వెళ్లే దారిలో..

విద్యుత్ తీగలకు అల్లుకున్న కొమ్మలను తొలగించాలి..



ఇందిరానగర్ శ్మశానవాటిక వద్ద విద్యుత్ స్తంభాలకు పచ్చని కొమ్మలు అల్లుకుపోయాయి. వర్షా కాలం వస్తే ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అని జంకుతున్నాం. కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలి. విద్యుత్ తీగలకు అల్లుకున్న కొమ్మలను తొలగించాలి.

– రాజేశ్వర చారి, ఇందిరానగర్

విద్యుత్ సమస్య పరిష్కరించాలి..



విద్యుత్ తీగలకు అల్లుకున్న పచ్చని కొమ్మల వల్ల నిత్యం విద్యుత్ తీగలు దగ్గరకు రావడంతో విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయి. తరచుగా విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారి విద్యుత్ అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలి.

– రవి, ఇందిరానగర్

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమాట 80, పచ్చిమిర్చి 100, బెండ 60, కాకర 80, దొండ 50, దోస 50, ఆలు 40, చామ 60, కీర 40, బీర 100, వంకాయ 40, గోకర 80, బీన్స్ 180, బీట్‌రూట్ 50, క్యాప్సికమ్ 80, క్యాబేజీ 40, క్యారెట్ 80, చిక్కుడు 120, ఉల్లి 40(కేజీ), ములక్కాయలు (1)10, కాలీఫ్లవర్ (1) 40, సొరకాయ (కేజీ) 30, అల్లం 180, వెల్లుల్లి 280.

ఇదే స్ఫూర్తితో స్థానిక ఎన్నికలకు

మెదక్ ఎంపీ రఘునందన్


మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్

పటాన్‌చెరు టౌన్: ఎంపీ ఎన్నికల్లో బూత్ స్థాయి కార్యకర్తల కృషి అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్దామని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బుధవారం పటాన్‌చెరు మండలం పాటీ గ్రామ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త ఎంపీ ఎన్నికల్లో ఒక సైనికుడిలా పోరాట ప్రతిభ కనబర్చి గెలుపునకు కృషి చేశారన్నారు. ఈ విజయం వారిదేనన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని అందుకు కార్యకర్తలు మరింతగా శ్రమించాలన్నారు. అనంతరం గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ, ప్రధాని మోదీ.. రైతులకు కిసాన్ సమ్మాన్ సమ్మేళన్ పథకం కింద రూ. 20 వేల కోట్లకుపైగా నిధులు విడుదల చేసిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ అంజిరెడ్డి, ఆదేల్లి రవీందర్, ఎడ్ల రమేష్, గిద్ద రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవి, మహిళా అధ్యక్షురాలు మాధురి, రాజేందర్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాసగుప్తా, డివిజన్ అధ్యక్షుడు నాగసాని నరేశ్, సీనియర్ నాయకులు అంజిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టార్ ఆస్పత్రిలో ట్రామా, యాక్సిడెంట్ రెస్పాన్స్ నెట్‌వర్క్


స్టార్ ట్రామా అండ్ యాక్సిడెంట్ రెస్పాన్స్ నెట్‌వర్క్‌ను ప్రారంభిస్తున్న అల్లు అరవింద్

రాయదుర్గం: స్టార్ ఆస్పత్రి ట్రామా, యాక్సిడెంట్ రెస్పాన్స్ నెట్‌వర్క్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం అభినందనీయమని ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ పేర్కొన్నారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలోని స్టార్ ఆస్పత్రిలో 'స్టార్ ట్రామా, యాక్సిడెంట్ రెస్పాన్స్ నెట్‌వర్క్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం స్టార్ ఆస్పత్రి నగరంలో ప్రవేశపెట్టిన 10 అధునాతన కార్డియాక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌లను కూడా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టార్‌లో అత్యవసర సేవలు ఆధునికతను సంతరించుకోవడం గొప్ప విషయమన్నారు. స్టార్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్ మన్నం మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా తాము రోగులకు అత్యంత మెరుగైన సేవలందిస్తున్నామని చెప్పారు. స్టార్ ఆస్పత్రి ఎమర్జెన్సీ మెడిసిన్ గ్రూప్ లీడ్ డాక్టర రాహుల్ కట్టా, ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ


రోడ్డున పడ్డ 100 మంది ఉద్యోగులు



మూతపడ్డ రైల్ వరల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ

గచ్చిబౌలి: ఉత్తమ శిక్షణ, ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగావకాశాలు కల్పిస్తామని నమ్మించిన ఓ సాఫ్ట్‌వేర్ సంస్థ బోర్డు తిప్పేయడంతో ఉద్యోగులు రోడ్డున పడ్డారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ సి.హెచ్ వెంకన్న తెలిపారు. గచ్చిబౌలి టెలికాంనగర్‌లో రైల్ వరల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కంపెనీ మే 24న కార్యకలాపాలు ప్రాంభించింది. శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తామని చెప్పి నిరుద్యోగుల నుంచి సెక్యూరిటీ డిపాజిట్ కింద ఒక్కో వ్యక్తి నుంచి రూ.40 నుంచి రూ.50 వేలు వసూలు చేశారు. కాగా గత ఐదు రోజులుగా కంపెనీని మూసివేశారు. మిగతా రాష్ట్రాలలో వాకబు చేయగా కంపెనీ మూసివేస్తే అక్కడా కేసులు అయ్యాయని తెలుసుకొని బాధితులు అవాక్కయ్యారు. కొందరు బాధితులు బుధవారం రాయదుర్గం పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దాదాపు వంద మంది నుంచి రూ.18 లక్షల వరకు వసూలు చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని, దేశవ్యాప్తంగా ఎంత మందిని మోసం చేశారో తెలియాల్సి ఉందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బెంగళూరు, ముంబై, పూణే,ఇండోర్, రాయపూర్, హైదరాబాద్ లలో బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. ఒకే రోజు అన్ని బ్రాంచ్‌లను మూసినట్లు ఆయన వివరించారు. ఇది ఇలా ఉంటే దేశ వ్యాప్తంగా 800 మంది బాధితులు ఉంటారని, రూ.ఐదు కోట్ల వరకు వసూలు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. బెంగళూర్‌లో ఉండే రైల్ వర ల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ప్రకాశ్ సింగ్‌తో పాటు మరికొందరిపై కేసు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



మియాపూర్: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ చోటు చేసుకుంది. ఎస్ఐ జగదీష్ వివరాల ప్రకారం ..మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హఫీజ్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఓ వ్యక్తి (55–65) అపస్మారకస్థితిలో పడి ఉన్నాడని మంగళవారం ఉదయం 10 గంటలకు మియాపూర్ పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

నేడు హిందూ సామ్రాజ్య దినోత్సవం

మోతీనగర్: మోతీనగర్‌లోని రాయల్ గార్డెన్‌లో 20వ తేదీ రాత్రి 7గంటలకు హిందూ సామ్రాజ్య దినోత్సవం నిర్వహించనున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చాలక్ డా. ఎస్‌కే జైస్వాల్ ఓ ప్రకటనలో తెలిపారు. 351 సంవత్సరాల క్రితం ఛత్రపతి శివాజీ హిందవీ సామ్రాజ్యాన్ని స్థాపించి సింహాసనాన్ని అధిష్టించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం నిర్వహిస్తున్నట్లున్న ఆయన తెలిపారు. అందరూ రాత్రి 7గంటలకు ముందే హాజరు కావాలని కోరారు.

భట్రాజుల సమస్యలను పరిష్కరించండి

ఆల్విన్‌కాలనీ: లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎంపీ ఈటల రాజేందర్‌ను బుధవారం భట్రాజు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లేపల్లి సీతారామరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదర్‌నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీతారామరాజు మాట్లాడుతూ భట్రాజు కులస్తుల సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ఆల్విన్‌కాలనీ: భూదేవిహిల్స్ ఏర్పడి దాదాపు 14 ఏళ్లవుతున్నా నేటికీ మౌలిక సదుపాయాలకు నోచుకోవడం లేదని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్‌యాదవ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ, జగద్గిరిగుట్ట డివిజన్ల మధ్యలో ఉండే ఈ కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. కొంతమంది మెప్పు కోసమే కార్పొరేటర్ భూదేవిహిల్స్ కాలనీని అభివృద్ధి చేయడం లేదని ఆయన ఆరోపించారు. కాలనీలో ఇళ్లు ఎక్కువ కావడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. అదే విధంగా రోడ్ల నిర్మాణం లేకపోవటంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన డీసీ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు.

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మోతీనగర్: పాండురంగనగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా బాల యోగం, యాగశాల, ద్వారతోరణా ధ్వజ కుంభారాధనం, బలిహరణం, మహా పూర్ణాహుతి వేంకటేశ్వర స్వామి శాంతి కల్యాణోత్సవం నిర్వహించారు.సాయంత్రం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

హఫీజ్‌పేట్: ప్రేమ్‌నగర్‌లో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై బుధవారం కాలనీవాసులు ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ..బస్తీలోని అంతర్గత సీసీ రోడ్లు, తాగునీటి పైప్‌లైన్, విద్యుత్ స్తంభాలు తదితర అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీకి విన్నవించామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బస్తీలో నెలకొన్న సమస్యలపై తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారన్నారు. త్వరలోనే ప్రేమ్‌నగర్‌లో పర్యటిస్తానన్నారు. కాలనీవాసులు సత్యం గౌడ్, మంగలి కృష్ణ, ప్రభాకర్, బాలా చారి, మల్లేష్, శివ, నాయుడు పాల్గొన్నారు.

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం అందజేస్తున్న హోంగార్డుల రాష్ట్ర సంక్షేమ సంఘం సభ్యులు

గచ్చిబౌలి: హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని హోంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర చైర్మన్, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి హోంగార్డుల రాష్ట్ర సంక్షేమ సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఓడీ హోంగార్డులను దృష్టిలో ఉంచుకొని హోంగార్డుల నియామకం చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. హోంగార్డులను రెగ్యులరైజ్ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని వారు గుర్తుచేశారు. హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుష్పాల అశోక ఉపాధ్యక్షుడు హన్మంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, పీఆర్‌ఓ రాజేంద్రప్రసాద్, ట్రెజరర్ గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

వర్షాకాలంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ స్నేహ శభరీష్




మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ స్నేహ శభరీష్

రాయదుర్గం: వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జీహెచ్‌ఎంసీలోని అన్ని విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా విధులు నిర్వహించాలని వెస్ట్‌జోన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శభరీష్ సూచించారు. గచ్చిబౌలిలోని జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ కార్యాలయంలో మాన్‌సూన్ బృందాలతో ఆమె బుధవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనునిత్యం అప్రమత్తంగా ఉండి అవసరమైన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా వర్షం వస్తే వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించామని, ఆయా ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాలాల ఆక్రమణలను తొలగించాలని, వర్షపునీరు ఆటంకం లేకుండా ముందుకు సాగేలా చూడాలన్నారు. వర్షం పడితే అందరూ అందుబాటులో ఉంటూ రోడ్లను పరిశీలిస్తూ ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా వాహనదారుల రాకపోకలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. నాలాల్లో చెత్తా, ఇతర వ్యర్థాలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు కూడా తలెత్తకుండా పలు విభాగాలతో సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎంఎంటీఎస్ రైలు ఢీకొని వ్యక్తి మృతి

హఫీజ్‌పేట్: ఎంఎంటీఎస్ రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన హఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ భాగ్యరాజ్ తెలిపిన ప్రకారం వివరాలు బుధవారం ఉదయం 10 గంటలకు హఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్ నుంచి హైటెక్ సిటీ రైల్వేస్టేషన్ మధ్యలో ఓ గుర్తు తెలియని వ్యక్తి (30) రైలు పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయం అయ్యింది. 108లో చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు నాంపల్లి జీఆర్‌పీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

శ్రద్ధాంజలి



కీ॥శే॥ తలసాని శంకర్ యాదవ్ గారు

మోండా మార్కెట్ కూరగాయల వర్తక సంఘం అధ్యక్షులు

జననం: 08-03-1963 మరణం: 10-06-2024

"ఎందరో పేదవారికి అండగా నిలబడిన మీ సేవాభావం మాకు ఆదర్శనీయం
మోండా మార్కెట్‌కు ప్రెసిడెంట్‌గా మీరు అందించిన సేవలు చిరస్మరణీయం"

ఆ మహాత్ముడిని కోల్పోయిన వారి అమ్మగారు తలసాని లలిత భాయ్, సతీమణి విజయలక్ష్మి, కుమారుడు శివలాల్ యాదవ్, కోడలు రజిని, మనువడు సారీష్ యాదవ్ (సాండీ) సోదరుడు **తలసాని శ్రీనివాస్ యాదవ్** (MLA) మరియు **తలసాని కుటుంబ సభ్యులందరికీ** మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి ఎల్లప్పుడూ బలమై నిలబడతామని తెలుపుకుంటూ, వారికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని కోరుకుంటూ .. బాధాతప్త హృదయాలతో

వియ్యంకుడు-వియ్యపురాలు: **వల్లాల చిన్న శ్రీశైలం యాదవ్ - కస్తూరి**

కూతురు - అల్లుడు: **వల్లాల వర్ష-నవీన్ యాదవ్**, మనువడు: **వల్లాల అన్ష్ యాదవ్**

కూతురు - అల్లుడు: **ఎర్రగుడ్ల వైశాలి యాదవ్-ప్రభాకర్ యాదవ్**

మనుమరాండ్లు: ఎర్రగుడ్ల నిత్య యాదవ్, శ్రీ యాదవ్, మనువడు: ఎర్రగుడ్ల క్రిష్ యాదవ్

వల్లాల వారి కుటుంబ సభ్యులు

వి.సత్యనారాయణ యాదవ్-విజయలక్ష్మి
వి.రమేష్ యాదవ్-వసంత
వి.లక్ష్మి యాదవ్
వి.ప్రవీణ్ యాదవ్ (వెంకట్)
వి.రిషి యాదవ్-ఐశ్వర్య యాదవ్
వి.మౌనిక యాదవ్, వి.శ్రావణి యాదవ్
వి.సౌందర్య యాదవ్, వి.మల్లిక యాదవ్
వి.వెన్నెల యాదవ్, వి.ఆరవ్ యాదవ్

జె.అశోక్ యాదవ్ - జయలక్ష్మి
ఎం.ఆంజనేయులు యాదవ్ - నాగలక్ష్మి
పి.గోవర్ధన్ యాదవ్ - రాజ్యలక్ష్మి
పి.మల్లేష్ యాదవ్ - ధనలక్ష్మి

బీసుపల్లి వారి కుటుంబసభ్యులు

బి.మల్లేశం యాదవ్-మంగమ్మ
బి.మహేష్ యాదవ్-ధనలక్ష్మి
బి.మహేందర్ యాదవ్-వనజ
బి.యాదగిరి యాదవ్-రాణి
బి.భాను చందర్ యాదవ్-నవిత
బి.నర్సింగ్ యాదవ్-సుధ
బి.శ్రీకాంత్ యాదవ్-పూజ
బి.రాజ్ మల్లేష్ యాదవ్-సువర్ణ
బి.విహన్ యాదవ్, వి.ఈషాన్ యాదవ్
బి.వేద్ యాదవ్, బి.బృవన్ యాదవ్
బి.ఆద్విక్ యాదవ్

నక్కా వారి కుటుంబ సభ్యులు

ఎన్.ఉమేష్ యాదవ్-సావిత్రి
ఎన్.శ్రీనివాస్ యాదవ్-సుఖన్య
ఎన్.రాహుల్ యాదవ్-శైలజ
ఎన్.రాహి యాదవ్
ఎన్.సాహస్ యాదవ్
ఎన్.స్వయం (రాఖీ) యాదవ్

కొల్లా అరవింద్ యాదవ్-నవనీత
బాతుక రవి యాదవ్-అనిత
గుర్రాల మధు యాదవ్-వాణి
మూసాపేట్ అరవింద్ యాదవ్-ప్రియాంక
పూచబోయిన అశోక్ యాదవ్-లత
యం.ప్రవీణ్ యాదవ్

పెద్దకర్మ: 20-06-2024,
గురువారం మధ్యాహ్నం 12:00 గం॥లకు

Lunch Follows

కార్యస్థలం: SVITఆడిటోరియం (మహబూబ్ కాలేజ్) ప్యాట్ని సెంటర్, సికింద్రాబాద్ నందు పెద్దకర్మ జరుపబడును.

స్వర్గీయ తలసాని శంకర్ యాదవ్ గారు మీ తలపు లేని రోజు గడవదు మాకు, మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరలని కోరుకుంటూ మీకు ఇవే మా ఘన నివాళులు